# పీఠిక.

శ్రీమదనంతకల్యాణగుణభూషితుండగు శ్రీ శ్రీనివాసుని యనుగ్రహవిశేషంబునను దేశబాంధవులును ఆయుర్వేదవైద్యాభిమానులునగు నాంధ్రసోదరుల యభిమానప్రోత్సాహములవలనను ఇప్పుడీ యెనిమిదవగుచ్ఛమును ప్రకటించుచున్నాడను. ఇంతవఱకు నీ గ్రంథమాలయందు ప్రచురింపబడియుండు గ్రంథరత్నములలో కొన్ని సంస్కృతమూలములకు వ్యాఖ్యానరూపములుగను కొన్ని కేవలపద్యరూపములుగను వ్రాయబడినవై యున్నవి. మాచే నింతవఱకును సంపాదింపబడియుండు వైద్యగ్రంథములలో మఱియొకవిధమగునవి కొన్ని గలవు. అవి యాంధ్రభాషయందు పద్యరూపమున వ్రాయబడినవై యున్నవి. ఆంధ్రవైద్యుల యుపయోగమునకై యింతకుపూర్వము చిరకాలముక్రిందటనే ఆంధ్రజననీప్రియపుత్రులగు కవివైద్యశిఖామణులు ఆంధ్రభాషాయోషామణికి అలంకారములుగ రచియించియుంచిన యాపద్యములగు గ్రంథంబులనుగూడ ప్రచురించుట నాకర్తవ్యంబులలో ముఖ్యమగుటచే నట్టి గ్రంథ మొకటి యిప్పుడు ప్రచురింపవలెంచి అందు చూర్ణవటికా కషాయ స్నేహ ఘృత అరిష్ట ఆసవాదిరూపంబులగు భేషజంబుల విధానంబును తదుపయుక్తంబులగు నోషధిమానాది వివరంబులును నను నీమొదలగు కల్పనములను దెలుపు "భేషజకల్పము" అను గ్రంథరత్నంబును ముద్రించి వెలువరింప దొరకొంటిని. ఈగ్రంథము సంస్కృతమునందు భేషజకల్పమునకు పద్యరూపమగు నాంధ్రీకరణము.

## సంస్కృతభేషజకల్పము.

ఈగ్రంథమును ప్రచురించునప్పటికి దానిని సరిచూచుకొనుటకు పీఠిక యొక్క పదియవపేజియందు గనబఱచినప్రకారము మాచే పది భేషజకల్పప్రతులు సంపాదింపబడినవి. వానినిబట్టి చూచినచో నాగ్రంథము భరద్వాజమతానుసారంబుగ చందనాచార్యపుత్రుండగు గంగాధరాచార్యునిచే కూర్చబడిన యొక ఆయుర్వేదసంహితాగ్రంథమునందలి కల్పస్థానములోని కొన్ని భాగములని తెలియుచున్నవి. ఈగంగాధరుని పుత్రుండగు మాధవాచార్యుడు

భావించియున్నారు. మరియు నాగ్రంథ మిప్పటికాని యీగ్రంథ మప్పటికాని [illegible] టీకను [illegible]. కావున వీరిద్దరును భిన్నులని చెప్పవలసి యున్నది. [illegible] కాలముల [illegible] మటుకు [illegible] తృప్తి [illegible].

## గ్రంథము.

వీనిలో [illegible] యీగ్రంథము నాలుగాశ్వాసములుగ విభ జింపబడి [illegible] క్రమముగ [illegible] దేశములు కాలములు [illegible] శాలలు మానములు [illegible] మొదలగునవి విభ జింపబడినవి. ఇట్టి [illegible] ప్రాచీనులయందలి భేదములనో మరి [illegible] కొన్ని [illegible] పూర్వోత్తర సందర్భములు [illegible]. అదిగాక మా లయము [illegible] నిర్ణయ [illegible] చెప్పియున్నాడు. [illegible] ఇట్టి విషయ ములను తిలకించినచో [illegible] గ్రంథవిషయములను కొంత [illegible].

ద్వితీయాశ్వాసమున చేయబడిన మానముల [illegible] వీరి కాల మున [illegible] మానములను గురించి అనేకవిధములగు పద్ధతులు [illegible] అందు [illegible] తెలియవచ్చును. కాని గ్రంథకర్త మాత్రము పరిశ్రమచేసి కొన్ని విషయములను తేల్చియున్నాడని యొప్పుకొనక తప్పదు. ఇట్టి [illegible] విషయములను చర్చించియున్నాడు. ఇట్టి గ్రంథ [illegible] మంతయు [illegible] గ్రంథకర్త యుప్పుడు కొండను [illegible] అనుభవ [illegible] గాక [illegible] గ్రంథముల [illegible] పర్యాలోకించి విష యముల [illegible] తెలియ వచ్చును. ఇట్టి [illegible] యీగ్రంథము విషయమునందేగాక శైలి యందును [illegible]. కాని [illegible] ప్రాస [illegible] కొన్ని [illegible] యున్నవి.

ఈ గ్రంథవ్యాఖ్యారచనమునకు నాకీక్రిందిప్రతులు సహాయములైనవి.

1. క. { మైసూరు మహారాజాస్థాన విద్వద్వైద్యులగు అన్నో. అన్నయ్య పండితులవారిచే పంపబడిన తాటాకుప్రతి.

2. ఖ.
3. గ.
4. ఘ. } చెన్నపురియందలి ఆంధ్రసాహిత్య పరిషత్పుస్తక భాండాగారమువారొసగిన తాటాకుప్రతులు.

5. ఙ. { మచిలీబందరు వాస్తవ్యులగు శ్రీమాన్, అగ్నిహోత్రం-అప్పలాచార్యులవారు పంపిన తాటాకుప్రతి.

ఆయుర్వేదకళాశాలా పుస్తక భాండాగారములోని.

| | | | |
|---|---|---|---|
| 6. చ. | ఆంధ్రలిపి | కాగితపుప్రతి | వ్యాఖ్యానముతో |
| 7. ఛ. | ,, | ,, | మూలముమాత్రము |
| 8. జ. | ,, | ,, | ,, |
| 9. ఝ. | కన్నడలిపి | ,, | ,, |
| 10. ఞ. | ,, | ,, | ,, |

---

## విజ్ఞాపనము.

ఆయుర్వేద వైద్యగ్రంథములు సంస్కృతము లేక తెనుగు భాషలయందు వ్రాయబడియుండునవి అప్పటప్పట వివరిగనుండవచ్చును. ఆయుర్వేదాభిమానులగువారు మా ఆయుర్వేదాశ్రమ కార్యాలయమునకు ఆ గ్రంథముల వివరమును వ్రాసి దెల్పిన వానిని వ్రాయించి ముద్రించుటకు తగుప్రయత్నము జేసెదను.

ఆయుర్వేదకళాశాల,
చెన్నపురి. }

ఇట్లు విన్నవించు,
వైద్యరత్న, పండిత డి. గోపాలాచార్లు,
ఎ. వి. ఎస్., ఎ. ఎమ్. బి.

—॥ తాత్పర్య ప్రారంభము. ॥—

ఉ॥ శ్రీలసదక్షియుగ్మమున జందురుభాను సుధాబ్ధిదీప్తులన్ ।
చాలఁగఁజిమ్మిలోకతతి సంసృతిరోగ భయంబుఁ బాపఁగా ।
మేలగుఁగృత్యముల్ నెరపి మించి చరించుచు సర్వలోకపా ।
లాలయుఁడైనయావిభు శ్రియఃపతి నెంచెద నిష్టసిద్ధికై॥

గీ॥ రోగజాలమెల్ల లోకంబులం జేరి । మనుజకోటి నార్చి మసఁగుచుండ ।
దానినుత్తరింప ధన్వంతరీమూర్తి । నైనయుసంగ సెవ్వ జితనిచలతు॥

క॥ చరకుని సుశ్రుతు నత్రిజు । వరగుణులౌయాశ్వి సేయ వైద్యోత్తములన్ ।
వరుసన్ వాగ్భటు నవ్యుల । సురుచిర వైద్యాబ్ధిమథన సూరిం దలఁతున్॥

ఉ-మా॥ ఖ్యాతినిమించు దీవియను వన్నియమందున పూతతాలసన్ ।
గౌతమగోత్రయుక్తమున నారవమందిన కృష్ణమార్యుడన్ ।
భూతలదేవపౌత్రకుఁడ పుణ్యచరిత్రకు రాజ్యలక్ష్మికిన్ ।
పూతుఁడ రామకృష్ణునకుఁ బుత్రుఁడ వైఖనసూత్రనిష్ఠుడన్ ।
అతతకీర్తియౌ మహీశురాధిపకృష్ణనరేంద్రసాస్త్రిలిన్ ।
నేతయటంచుఁ బొండిలిని నిస్తులకీర్తి గడించి సంస్కృతా ।
ద్యైత్రికలాలయాంగ భిషగీయవిభాగపు నేరుపుం దునై ।
ఖ్యాతమెలాస్పురాంబునిధి జాతుఁడనై యుల పుట్టసామిసం ।
ప్రీతికిఁ బాత్రుఁడై వివిధరీతుల నొప్పెడు వైద్యవార్తలో ।
లోతు నెరింగితిన్ సుజన లోలుఁడ నే మన జాగ్రఖండితా ।
రాతిముదంబుతో నొసగ రక్తిఁ జెలంగితి "వైద్యరత్న" నా ।
నూతనమౌ బిరుందమితి మోదమునందగ గంటినిద్ధరన్ ॥

క॥ శంగంబుల గవిరాజులు । భంగంబించుకయును లేని పరమప్రీతిన్ ।
సంగతిఁ జేసి "భేషజ్మణి" । పింగము నని జెప్పిరెంతో సేమ్యాపలిర్పన్ ॥

మ॥ అటుబొంబాయిఁ సమీపదేశ బుసులత్యంతోద్ధ మోదంబునన్ ।
"దిటవౌర త్తిరి వైద్యపిన్యజగతిన్ దీక్షన్ జెలంగంగ జే

### —( జాంగలదేశము. )—

చ॥ పులినములుఁ గిరుల్ ఝరులు భూరుహముల్ మృదుకంట
కంబులుఁ । జలకము లుష్ణమై దనరు చాలఁ ద్రవ్యగ
నాకసంబు ని । క్కలిఁ గనిపించు మానవులు క్లేశముచే
గృశియింత్రు వాతరో । గులు కటువౌ రసంబు సమకూ
డును జాంగలలక్షణంబులై॥ ౧౪॥

తా॥ ఇసుకతిన్నెలు, పర్వతములు, ప్రవాహములు, మృదువగుముండ్లు గలచెట్లు, చాలలోతున నుష్ణమగు జలములుగనుండుట, ఆకాశము విస్తారమగుచుండుట, మనుజులు వాతరోగముగలిగి క్లేశయుక్తులై కృశించియుండుట, కటువగు రుచిగలుగు ద్రవ్యంబులగలిగించు భూములు నివి జాంగలప్రదేశ లక్షణములై యొప్పును.

### —( అనూపదేశము. )—

మ॥ మెఱుపుఁ శైత్యము నాచుగప్పుమడుగుల్ మీనంబులుఁ
రాభ్రభూ । ధరముల్ వృక్షములుం దృణోచ్ఛ్రయ
ము హింతాలంబులుఁ దాళముల్ । నరులుఁ స్థూలులు
గండమాలలు గళగ్రంథుల్ కఫవ్యాధిమా । ధురిఁజె
న్నారురసంబనూపమునకుఁ దోఁచుఁ లలామంబులై॥

తా॥ మెఱుగును చల్లదనమును గలభూములును, నాచుగప్పి చేపలుగల మడుగులును, రాళ్లును, కొండలును, చెట్లును, విస్తారము గడ్డియు, ఈతచెట్లును, తాటిచెట్లును, లావుగనుండు మనుజులును, గండమాలలు గళగ్రంథులు కఫవ్యాధులును కలిగియుండుటయు, తియ్యనిరుచిగల ద్రవ్యంబులుగలుగు ప్రదేశములును అనూపదేశలక్షణములుగ నెఱుంగునది.

కలిగొట్టు దుందిల కలబంద బొరిజ
  డింటెన మోదుగ త్రిఫల వంగ।
యిప్ప వాకుడు కల్లె యిరుగుడు జిల్లేడు
  పసుపు వావిలి యుప్పి ప్రబ్బ గొబ్బి।
మొగలి బోడతరంబు మునగ యుచ్చిత నీలి
  మద్ది వాయింట కామంచి నువ్వు।
మొక్కదేవదారు కుక్కవాయింటయు
నుత్తరేణి మొదలు నొప్పుచుండు।
తఘారమందు సారసంగతి నొనగూడి
నౌషధములకెల్ల నమలమగుచు॥  ౮౩॥

తా॥ చిత్రమూలము, బ్రహ్మజెముడు, అడ్డసరము, చవ్యము, కానుగు, గలిజేరు, నెమిలి (పూతికరంజమను కానుగులోనిభేదము), తెగడ, కలిగొట్టు, దుందిలము, కలబంద, బొరిజము, డింటెన, మోదుగ, కరక, తాడి, ఉశిరిక, వంగ, ఇప్ప, వాకుడు, కల్లె, ఇరుగుడు, జిల్లేడు, పసుపు, వావిలి, ఉప్పి, ప్రబ్బలి, నీరుగొబ్బి, మొగలి, బోడతరము, మునగ, ఉచ్చిత (ఉత్తి), నీలి, మద్ది, వాయింట, కామంచి, నూవు, మొక్కపుచెట్టు, దేవదారు, కుక్కవాయింట, ఉత్తరేణి యీమొదలగునవిక్షారమున సారముగలవై ఔషధప్రయోగయోగ్యములై యుండును.

—॥ క్షీరసారములు. ॥—

సీ॥ క్షీరసారంబులై నుతికెందు తిల్వ
  కంబు జిల్లేడు యాస్ఫోటకంబు బ్రహ్మ।
జెముడు కన్యకుమారి రాకుజెముడు పాల
  మాను నాదిగ వృక్షసంతాన మరయ॥  ౮౪॥

చిత్రమూలంబు జీడికి శ్రేష్ఠమగును
వెలగ మారేడు లేకున్న వెలగవచ్చు॥ ౫౮॥

తా॥ పుష్కరమూలమునకు మంచిగంధము, తామరతూళ్ళు వీనిలో నెద్దియైనను, కుంకుమపూవునకు తామరకేసరములును, అష్టవర్గమునకు (జీవకము, ఋషభకము, మేద, మహామేద. కాకోలి, క్షీరకాకోలి, ఋద్ధి, వృద్ధి.) బలాత్రయము (చిట్టాముట్టి, పేరాముట్టి, జిబిలిక), మునుబాల, అతిమధురము వీనిలో నెద్దియైనను, మైసాక్షికి వేపజిగురును, ఉప్పునకు సైంధవలవణమును, కరవేపకు గలిజేరును, గలిజేరుకు ఆటికమామిడియు, నెద్దమానుకు క్రానుగయు, జీడికి చిత్రమూలంబును, మారేడునకు వెలగయు ప్రతివస్తువులుగ గ్రహింపదగును.

సీ॥ అతిబల లేనిచో సమము మహాబల
చేగటిదూలకు బాగు పాఠ ।
వాకుడుమకు ముల్క వాసికెక్కను బ్రహ్మ
మేడికి మోదుగ గూడవచ్చు ।
జెముడు లేకున్న చన్యము మంచివాయింట
కుక్కవాయింటల గూడు నొకటి ।
లలితమా వట్టివేళ్ళకును శ్రీగంధంబు
నమరు సుగంధిపాలయిన గాని ।
దంతికిని గూడు తెగడ చిత్రముల నొకటి
కరకకుం బాడి బెల్లంబు ఖండమునకు ।
తేనె లేకున్నచో బ్రాతనూనె యూను
నెయ్యి లేకున్నచో మేకనెయ్యి దనరు॥ ౫౯॥

మధ్యమమ్ । వరం షోడశనిష్కం తు మధ్యం ద్వాదశనిష్కకమ్ । కేచిదష్టకమి చ్ఛంతి పరేనిష్కాష్టకం విదుః॥" దీనిననుసరించి అయిదునిష్కముల పరిమితిగల ఫలమును చేర్చి పదునారునిష్కముల పరిమితిగల ఫలమును తీసివైచి యిచ్చట నెనిమిదవపద్యమున చూపబడిన ఫలవివరణము చేయబడినది. ఏడవపద్యమున కనుపరచిన వరహాల మొత్తములచే నేర్పడు ఫలములయొక్క వివరణమునకు మూలముగుపడదు. కావున నయ్యది యప్పటిలోకవ్యవహారము ననుసరించిచేయ బడిన విభాగముగ కన్పట్టుచున్నది. మరియు తరువాత తొమ్మిదవపద్యమున చెప్పబడిన ప్రతిజ్ఞననుసరించి చేయబడిన మానవివరణమున నిష్కములును ఫల ములును అయిదువిధములుగ చూపబడినవి.

1. అవిరెండు ఫలము నిష్కము
   ల విషోడశ సంఖ్యదగును నలరారు భువిన్ (౨-ఆ. ౧౪-ప.)
2. శాణదశకమైన సరవి ఫలము
   ఆలరు నిష్క నూటయురవడి వరిగింజ
   లెత్తు నిష్కమునియు నెనిమిదైన॥ (౨-ఆ. ౨౦-ప)
3. దశపణం బౌనిష్కముల్ నిష్కముల్ ।
   దశ బన్నెండయినం బలంబు (౨-ఆ. ౨౨-ప.)
4. ... ... ... ... ... శాణ
   ములు రెండు నిష్కంబు ఫలముత్రైదు
5. ... ... ... ... ... మాష
   లిరువదైనను నిష్కంబు నరయ నిష్క
   ములు బదైనను ఫలము. ... ... (౨-ఆ. ౨౩-ప.)

ఇట్లు ప్రతిజ్ఞకు భిన్నముగ నైదువిధముల ఫలముల రూపించుటకును కొన్నిటియందు నిష్కమానము పెద్దదిగను కొన్నిటియందు ఫలమానము పెద్దది గను వ్రాయుటకును కారణ మగుపడదు. మరియు నీ పద్యభాగము లన్నియు

క॥ అవి రెండు నరఫలం బగు
వివరింపగ నదియశుక్తి పేరొప్పెడు న।
య్యవి రెండు ఫలము నిష్కము।
లవి షోడశ సంఖ్య దగుచు నలరారు భువిన్॥ ౧౪॥

తా॥ రెండుకాణము లొకపటకము దీనికే కోలము, బదరము, దృగ్మము, అని పేళ్లుగలవు. రెండుపటకము లొకయక్షముగు, ఈయక్షమునకు పిచ్చొత్తు, కర్షము, సువర్ణము, తిందుకము, బిడాలపదము, కబళగ్రహము, పిచువు, పాణితలము, అక్షము, పాణిమానిక యను పేళ్లుగలవు.

ఈయక్షములు రెండుగూడిన నరఫలంబగు దీనికే శుక్తియని పేరు గలదు. రెండుగపలము (శుక్తి) లొకపలము. పలమునకు పదునారు నిష్కములు,

సీ॥ ఫలములు రెండైన ప్రసృతంబు నయ్యవి
రెండైన కుడవార్ధరీతి నవియు।
యుగమైన కుడవంబు దగుకుండి కుడము
లంజలి యని దాని కాహ్వాయములు।
కుడవద్వయంబైన కుంభం బనందగు
పరికింపగ పదారు ఫలము లగును।
అవి నాలుగైనచో నాఢకంబగు కంస
భాజన శుభ ముఖ వాద్య పాత్ర।
కలశ చపక సముద్రాఢకంబులనగ
నాఢకాఖ్యలు పదిదగు నాఢకములు।
రెండు శివమగు శివములు రెండు ద్రోణ
సంజ్ఞ నొందును తన్నామ సరణి వినుము॥ ౧౫॥

తా॥ యవాగూద్రవ్యంబుల కరుబడి నాలుగురెట్లు జలములఁ జేర్చి యెనిమిదవభాగము మిగులునట్లు కాచిన నయ్యది పేయకషాయంబగు. పేయాదులయందు జేర్పఁబడిన కషాయము పేయకషాయ మనంబడు.

— స్నేహకషాయవిధి. —

గీ॥ సేకసమకృత్యయుక్తమై స్నేహ మొప్పఁ
కతన పాకంబు తోడుత గల్గుచున్న ।
రహిఁదగు చతుర్దశ ప్రకారంబు లెల్ల
దేజరిలు శాస్త్రపద్ధత్యుదీరితములు॥ ౬౩॥

తా॥ స్నేహకషాయవిధియు సేకకషాయవిధి ననుసరించియుండును. ఇదియును కషాయపాకంబులం దొకటిఁ జేర్చిన కషాయములు పదునాలుగు విధములనుండును. స్నేహపాకముల నుపయోగింపబడు కషాయము స్నేహకషాయముగ జెప్పుదురు.

— చరకమతమున కషాయభేదములు తద్విధులు. —

సీ॥ దగు సేకమునకు నర్ధప్రమాణము గాచ
స్నేహంబునకు పాదశేష మమరు ।
నలరు పానకషాయమందున నష్టాంశ
ముల ప్రణమున షోడశాంశకంబు ।
ఐదవభాగ మాస్యక్షాళనమునకు
షష్ఠాంశ గండూషసారమునకు ।
వస్తికషాయము వరలు ద్వాదశభాగ
మరయ సప్తవిధంబులనుచు చరక ।
వర్యసమ్మతమిదియగు వరుస దేశ
కాలశక్తిప్రయోగ తత్క్రమము లెరిగి ।

